# Government Degree College, Siddipet (Autonomous)

Accredited with 'A' grade by NAAC; Affiliated to Osmania University

## Gender Sensitization Activities

### Gender Sensitization Awareness Workshop






ఆదివారం 15 మార్చి 2020 | ఈనాడు సిద్దిపేట

# మహిళలు తమను తాము రక్షించుకోవాలి

సిద్దిపేట టౌన్, న్యూస్‌టుడే: మహిళల రక్షణ, భద్రత అత్యంత కీలకమని, కుటుంబం నుంచి అవి మొదలు కావాలని వైస్ ప్రిన్సిపల్ అయోధ్యరెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో 'జెండర్ సెన్సిటిగేషన్ అండ్ సెక్సువల్ హరాస్‌మెంట్ ఆఫ్ వుమెన్ ఎట్ వర్క్ ప్లేస్' అంశంపై శనివారం కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. బాలికలు, విద్యార్థినుల్లో ధైర్యాన్ని అలవర్చాలన్నారు. తమను తాము రక్షించుకునే దిశగా తల్లిదండ్రులు, గురువు చైతన్యం తేవాలన్నారు. రిసోర్సు పర్సన్, మైక్రో బయాలజీ విభాగాధిపతి డా.పి.పల్లవి మాట్లాడుతూ.. ఆదునిక కాలంలో మహిళలు అసంఘటిత, సంఘటిత రంగాల్లో పని చేస్తున్నారని, సురక్షిత వాతావరణం కల్పించాలన్నారు. వక్త వర్షాభార్గవి మాట్లాడుతూ.. కీలకమైన అంశాల్లో పురుషుల ఆధిపత్యమే కొనసాగుతోందన్నారు. అందుకు కుటుంబ ఆస్తుల్లో 80 శాతం పురుషుల పేరిట ఉండటమేనని తెలిపారు. పోక్సో చట్టం ప్రాధాన్యతను వివరించారు. సమాజ శ్రేయస్సుకు అనుగుణంగా ఆలోచనల్లో మార్పు రావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రూపుల వారీగా పోస్టర్ ప్రజెంటేషన్ చేపట్టారు. జిల్లా ఐసీసీ సమన్వయకర్త శైలజ, నిర్వాహక కార్యదర్శి సునీత, సఖి కేంద్రం ప్రతినిధి లక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపల్ అయోధ్యరెడ్డి

గోడపత్రిక ప్రదర్శిస్తున్న విద్యార్థులు

- ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా నిర్వహించిన ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆహార భద్రత అధికారి రవీందర్‌రావు, వినియోగదారుల క్లబ్ కన్వీనర్ రాజు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటలింగం, వైస్ ప్రిన్సిపల్ అయోధ్యరెడ్డి, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి బాలచంద్రం వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. సేవల్లో లోపం, హక్కులను భంగం కలిగినపుడు జిల్లాస్థాయిలో వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించవచ్చన్నారు.

